# కరీంనగర్ కాంగ్రెస్‌లో కలకలం

- పురమల్లకు టికెట్ కేటాయింపుతో భగ్గుమన్న విభేదాలు
- డీసీసీ ఆఫీసు ఎదుట అసలైన కార్యకర్తల ధర్నా
- పార్టీ తమను ఎందుకు గుర్తించ లేదని ప్రశ్నల వర్షం
- అభ్యర్థి వచ్చి బుజ్జగించినా వినని నాయకులు
- అసలైన పార్టీ శ్రేణులు లేకుండానే అభ్యర్థి ప్రచారం

కరీంనగర్, నవంబర్ 7 (నమస్తే తెలంగాణ) : సీనియర్లను, ఇన్నాళ్లూ పార్టీ కోసం కష్టపడిన వారిని విస్మరించి ఎన్నికలప్పుడే పార్టీలోకి వచ్చిన పురమల్ల శ్రీనివాస్‌కు టికెట్ కేటాయించడంతో కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీలో విభేదాలు ఒక్కసారిగా భగ్గుమన్నాయి. మంగళవారం కరీంనగర్‌లోని డీసీసీ కార్యాలయం ఎదుట అసలైన కాంగ్రెస్ కార్యకర్తలు ధర్నాకు దిగారు. రెండు పర్యాయాలు అధికారంలో లేకున్నా కష్టపడి పార్టీ ఉనికి నిలబెట్టుకుంటూ వచ్చిన తమను విస్మరించి, ఎన్నికల సమయంలో పార్టీలో చేరిన పురమల్ల శ్రీనివాస్‌కు కరీంనగర్ అసెంబ్లీ టికెట్ ఎలా కేటాయిస్తారని కాంగ్రెస్ పార్టీ నాయకులు తీవ్రంగా మండి పడ్డారు. కష్టకాలంలో ఉన్నప్పుడు పార్టీ వెంట నిలబడిన వారిని అధిష్టానం ఎందుకు గుర్తించలేదని ప్రశ్నించారు. డబ్బులు ఎవరికి ఎక్కువ ఉంటే వాళ్లకే టికెట్ కేటాయిస్తే పార్టీ కోసం, సిద్ధాంతాల కోసం పనిచేస్తున్న కార్యకర్తలను ఎన్నికల సమయంలో విస్మరించడం కాంగ్రెస్ పెద్దలకు ఎంత వరకు సమంజసమని నిలదీశారు. 2014 నుంచి ఇప్పటి వరకు రెండు పర్యాయాలు అధికారంలో లేకున్నా, ఒక్కొక్కరు పార్టీని వీడి పోతున్నా కరీంనగర్ అసెంబ్లీలో కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి నాయకత్వంలో పనిచేస్తూ వచ్చామని కొందరు నాయకులు వ్యాఖ్యానించారు. పార్టీ కోసం ఏ ఒక్కనాడు పట్టించుకోని, కార్యకర్తలతో, పార్టీతో సంబంధం లేని పురమల్ల శ్రీనివాస్‌కు టికెట్ కేటాయించడంపై కాంగ్రెస్ సీనియర్ నాయకులు కూడా హతాషులయ్యారు.

**డీసీసీ ఆఫీసు ఎదుట ధర్నా**

సీనియర్ నాయకులు, పార్టీ కోసం కష్టపడిన నాయకులను కాదని పురమల్ల శ్రీనివాస్‌కు టికెట్ కేటాయించడంతో ఆ పార్టీ టికెట్ ఆశించిన నాయకులు తీవ్ర అసంతప్తితో ఉన్నారు. పార్టీ టికెట్ ఆశించి చివరి నిమిషం వరకు ప్రయత్నించిన మాజీ ఎమ్మెల్సీ టీ సంతోష్‌కుమార్, సీనియర్ నాయకులు వైద్యుల అంజనీకుమార్, మేనేని రోహిత్‌రావు, రేగులపాటి రమ్యారావు తీవ్ర నిరాశకులోనయ్యారు. ముఖ్యంగా కరీంనగర్ నియోజకవర్గంలో ఇన్నాళ్లూ పార్టీ కోసం కష్టపడిన సిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డికైనా టికెట్ వస్తుందని పార్టీ సీనియర్ నాయకులు భావిస్తూ వచ్చారు. తీరా నిన్న గాక మొన్న పార్టీలోకి వచ్చిన పురమల్ల శ్రీనివాస్‌కు కేటాయించడం వెనుక ఆంతర్యం ఏమిటనే ప్రశ్నలను కాంగ్రెస్ నాయకులు సంధిస్తున్నారు. ఈ నేపథ్యంలో సిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు నరేందర్‌రెడ్డి అనుచరులు మంగళవారం డీసీసీ ఆఫీసు ఎదుట ధర్నాకు దిగారు. నరేందర్‌రెడ్డికి టికెట్ కేటాయించక పోవడంతో పార్టీ నాయకులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. నరేందర్‌రెడ్డి జిందాబాద్ అంటూ నినదించారు. ఇదే సమయంలో అక్కడికి వచ్చిన పురమల్ల శ్రీనివాస్ నరేందర్‌రెడ్డితో మాట్లాడే ప్రయత్నం చేశారు. టికెట్ కేటాయింపులో తమను కనీసం సంప్రదించకుండా పార్టీ అధిష్టానం నిర్ణయం తీసుకుని తమను తీవ్రంగా అవమాన పర్చిందని కార్యకర్తలు పురమల్లపై మండిపడ్డారు. ఇన్నాళ్లూ కష్టపడినా గుర్తింపు లేకుండా పోయిందని, పార్టీ కోసం కృషి చేసిన వారిని పూర్తిగా విస్మరించిందని కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీ అభ్యర్థి అక్కడే ఉండగా నరేందర్‌రెడ్డితో పార్టీ కార్యకర్తలు అక్కడి నుంచి వెళ్లి పోయారు. కాగా, మంగళవారం సాయంత్రం అసలైన పార్టీ కార్యకర్తలు లేకుండానే కరీంనగర్‌లోని భగత్‌నగర్‌లో పురమల్ల శ్రీనివాస్ తన ప్రచారాన్ని ప్రారంభించారు.

**అసంతప్తికి కారణాలివేనా?**

బొమ్మకల్ సర్పంచ్‌గా ఉన్న పురమల్ల శ్రీనివాస్‌కు కాంగ్రెస్ టికెట్ కేటాయించడంపై ఆ పార్టీలో తీవ్ర అసంతప్తి సెగలు కక్కుతోంది. ఎందరెందరో సీనియర్ నాయకులు టికెట్ ఆశించి రెండు మూడేళ్లుగా ఒక ప్రణాళిక ప్రకారం పార్టీ కార్యకలాపాలు నిర్వహిస్తూ వస్తున్నారు. పార్టీ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి అయిన ఎం సత్యనారాయణ రావు మనవడు రోహిత్‌రావు ఇక్కడి నుంచి పోటీ చేయాలని కొంత కాలంగా పార్టీ కార్యకలాపాల్లో చురుకుగా పాల్గొంటున్నారు. టికెట్ వస్తుందని ఎన్నో ఆశలు పెట్టుకున్న ఆయన అధిష్టానంపై ఒత్తిడి కూడా తెచ్చారు. అయినా, అతనికి టికెట్ దక్కలేదు. సిటీ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఉన్న నరేందర్‌రెడ్డి పరిస్థితి కూడా ఇలాగే ఉంది. అట్టడుగు స్థాయికి దిగజారిన పార్టీకి తిరిగి జీవం పోసి ఉనికి కాపాడుకుంటూ వచ్చిన ఆయనకు కూడా పార్టీ మొండి చేయి చూపింది. సీనియర్ నాయకుడు పొన్నం ప్రభాకర్ కరీంనగర్‌ను వదిలి హుస్నాబాద్‌కు వెళ్లడంతో రేగులపాటి రమ్యారావు లాంటి నాయకులు కూడా కరీంనగర్ టికెట్‌పై కన్నేశారు. స్థానికంగా జరిగే కార్యకలాపాల్లోనూ చురుకుగా పాల్గొంటూ వచ్చారు. టికెట్ తమకే వస్తుందని ఎన్నో ఆశలు పెంచుకున్నప్పటికీ చివరికి పార్టీతో సంబంధం లేని వ్యక్తికి టికెట్ కేటాయించడం వీరందరినీ ఆశ్చర్యానికి గురి చేసింది. పార్టీ కోసం ఇన్నాళ్లూ కష్టపడినా ఎవరికో ఒకరికి టికెట్ వచ్చినా ఫరవా లేదనుకుంటూ వచ్చిన సీనియర్లందరినీ విస్మరించి పార్టీకి సంబంధం లేని వ్యక్తికి టికెట్ కేటాయించడంపై కాంగ్రెస్‌లో విభేదాలు భగ్గుమంటున్నాయి.. అంతే కాకుండా అనేక కేసుల్లో నిందితుడిగా ఉన్న పురమల్లకు టికెట్ కేటాయించడం అందరినీ ఆశ్చర్యానికి గురి చేసింది.


## నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**DISTRIBUTORS WANTED**

★ Wanted 4G బ్రాండ్ పరోటా (Parota) ప్యాకెట్స్ మార్కెటింగ్ మరియు సేల్స్ కొరకు మండలాలు మరియు జిల్లాల వారీగా డిస్ట్రిబ్యూటర్లు కావలెను. 8074422844.
NT-320905-All

**CHANGE OF NAME**

★ I, MAHAMMED THAJODDIN, R/o. H.No. 2-30/2, Village and Mandal Ellanthakunta, Dist. Rajanna Sircilla, TS. Hence forth shall be known as MAHAMMED THAJUDDIN.
NT-320778

★ I, CHINTHAMADUKA KALYAN, R/o. 5-61/6, Village Anantharam, Mandal Ellanthakunta, Dist. Rajanna Sircilla, TS. Hence forth shall be known as CHINTHAMADAKA KALYAN, S/o. Chinthamadaka Rajaiah.
NT-320778

**CHANGE OF NAME**

★ I, MAMIDI DEEKSHITH, R/o. 1-10-272, Priyadarshini Nagar, Metpally, Jagtiyal-505 325. Changed My Name as MAMIDI DEEKSHITH REDDY, S/o. Mamidi bhaskar Reddy.
NT-320276

**CHANGE OF NAME**

★ I, BANDAMEEDHI SATHISH, S/o. Rajamouli, R/o. 1-79, Nustulapur, Thimmapur, Karimnagar, TS. Changed My Name as BANDAMEEDI SATHISH, S/o. Rajamouli.
NT-320779

★ I, BEDIDA KARUNAKAR, S/o. Ramchandram, R/o. 1-82/1, Edulagattapally, Manakondur, Karimnagar, TS. Changed My Name as BEDADHA KARUNAKAR, S/o. Ramchandram.
NT-320779

**WANTED**

★ రామకృష్ణ గ్రూప్ (TS No. 1) Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులకు/పేషెంట్ల సేవకు, వంట/ఇంటి పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. తెలంగాణ అంతటా వర్కర్లను మీ ఇంటికి పంపగలము. Ph: 9618802390, 9912611122.
NT-314452

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.





# నాయీ బ్రాహ్మణులకు అండగా నిలిచింది బీఆర్‌ఎస్

- మరోసారి అవకాశం ఇవ్వండి
- కరీంనగర్‌ను సుందరంగా మార్చుతా
- మంత్రి గంగుల కమలాకర్



నాయీ బ్రాహ్మణ సంఘం ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న మంత్రి గంగుల

కార్పొరేషన్, నవంబర్ 7 : రాష్ట్ర ప్రభుత్వం నాయీ బ్రాహ్మణుల అభ్యున్నతి కోసం అనేక పథకాలు తీసుకువచ్చిందని, 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు అందిస్తున్నదని బీఆర్‌ఎస్ అభ్యర్థి, మంత్రి గంగుల కమలాకర్ స్పష్టం చేశారు. రానున్న రోజుల్లోనూ నాయీ బ్రాహ్మణుల కోసం అనేక కార్యక్రమాలు చేపడుతున్నామని పేర్కొన్నారు. మంగళవారం స్థానిక పద్మనాయక కల్యాణ మండపంలో నగర నాయీ బ్రాహ్మణ సంఘం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించగా మంత్రి గంగుల కమలాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వెనుకబడిన కులాల అభ్యున్నతి కోసం సీఎం కేసీఆర్ అనేక కార్యక్రమాలను తీసుకున్నారని తెలిపారు. కుల వృత్తులను ప్రోత్సహించేందుకు రూ.లక్ష ఆర్థిక సహాయం అందిస్తున్నామని పేర్కొన్నారు. దేశంలోనే ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రం తక్కువ సమయంలో అభివృద్ధిలో ముందుంజలో ఉందన్నారు. ప్రతి ఎకరాకూ సాగు నీరు అందించడంతో భూమికి బరువయ్యేంత పంటలు పడుతున్నాయన్నారు. మరోవైపు అభివృద్ధితోపాటుగా, సంక్షేమ పథకాలు అమలు అవుతున్నాయన్నారు. పచ్చ పడుతున్న తెలంగాణను చూసి ఓర్వలేక ఆంధ్రా నాయకులు తెలంగాణ సంపదను దోచుకోవడానికి కుట్రలు పన్నుతున్నారని దుయ్యబట్టారు. బీజేపీ, కాంగ్రెస్ ముసుగులో ఆంధ్ర నాయకులంతా హైదరాబాద్‌లో అడ్డా వేశారన్నారు. కేసీఆర్‌ను ఓడించి తెలంగాణను ఢిల్లీలో కాంగ్రెస్, బీజేపీలు కలిసి ఆంధ్రలో కలిపి ఇక్కడి నీరు, కరెంటు, హైదరాబాద్ సంపదను తరలించుకుపోవడానికి యత్నాలు చేస్తున్నారని మండిపడ్డారు. ఇలాంటి పార్టీలను నమ్మితే తెలంగాణ పిల్లల భవిష్యత్తు అంధకారం అవుతుందన్నారు. సమైక్య పాలనలో సాగు, తాగునీటి కోసం, కరెంటు లేక అరిగోస పడ్డామన్నారు. అలాంటి గోసలు పిల్లలు పడవద్దంటే పవిత్రమైన ఓటును కారు గుర్తుకు వేసి కేసీఆర్ చేతులను బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. కర్ణాటక ఎన్నికల్లో హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఆరు నెలలకే వాటిని అమలు చేయలేక చేతులు ఎత్తివేసిందన్నారు. ఇలాంటి పార్టీలను నమ్మితే మోసపోతామని తెలిపారు. రాష్ట్రం రాక ముందు కరీంనగర్ ఎలా ఉండే ఇప్పుడు ఎలా ఉందో ప్రజలు గమనించాలని సూచించారు. రోడ్లను అభివృద్ధి చేయడంతోపాటుగా కేబుల్ బ్రిడ్జి, మానేరు రివర్ ఫ్రంట్ వంటి ప్రాజెక్టులను తీసుకువచ్చి దేశంలో కరీంనగర్ పేరును తీసుకువచ్చే విధంగా పని చేశామన్నారు. ఈ ఎన్నికల్లో తనను గెలిపిస్తే ప్రస్తుతం సాగుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేయడంతోపాటుగా మరిన్ని ప్రాజెక్టులు తీసుకువచ్చి నగరాన్ని రాష్ట్రంలోనే గొప్ప తీర్చిదిద్దుతామన్నారు. ఈ సమావేశంలో నగర మేయర్ యాదగిరి సునీల్‌రావు, బీఆర్‌ఎస్ నగరాధ్యక్షుడు చల్ల హరిశంకర్, నాయకులు పాల్గొన్నారు.



సమావేశానికి హాజరైన నాయీ బ్రాహ్మణులు